# శ్రీ రామ చంద్ర మిషన్®

# ఎఖోస్ ఇండియా

సెప్టెంబర్ 2009 | సభ్యులకు మాత్రమే | సంపుటి 2 సంచిక 5


ప్రియమైన సోదరీ సోదరులారా!

నమస్కారములు,

తిరుప్పూరులో మాస్టర్‌గారి 83వ జన్మదిన వేడుకల సమయంలో ఏర్పాటు చేసిన ఎకోస్ ఇండియా ప్రదర్శనశాల వద్ద అభ్యాసీలను ఎందరినో కలుసుకోగలిగిన సందర్భం మా అందరికీ ఎంతో ఆనందదాయకమైనది.

350 మందికి పైగా అభ్యాసీలు విభిన్న భాషలలో ఎకోస్ ఇండియా న్యూస్ లెటర్‌కు నమోదు చేసుకోవడం మాకు సంతోషాన్ని కలిగించింది.

ఎకోస్ ఇండియా సమన్వయదారులు మరియు వలంటీర్లతో కూడా మేము జరిపిన సమావేశము, న్యూస్‌లెటర్‌ను సమన్వయపరచుట మరియు పంపిణీల సంబంధిత విషయాలపై దృష్టి సారించడానికి మాకెంతో సహాయకారి అయ్యింది. ప్రస్తుత సంచిక దేశవ్యాప్తంగా ఆగష్టు 12న, యునైటెడ్ నేషన్స్ ఇంటర్నేషనల్ యూత్ డే స్థాపనాదినం సందర్భంగా నిర్వహించిన అఖిల భారత వ్యాసరచన కార్యక్రమం గురించిన వార్తలను అందచేస్తుంది.

జోనల్ వార్తలు, ఇండోర్ (MP) నందు జరిగిన ప్రశిక్షకుల సమావేశము, చిత్తనూరు (AP) లోని మిషన్ కార్యక్రమముల ప్రారంభము, రాంఘర్ (జార్ఖండ్) లో ధ్యానమందిర ప్రారంభోత్సవం, వివిధ జోన్‌లలో జరిగిన ఓపెన్‌హౌస్ మరియు అభ్యాసీ శిక్షణా కార్యక్రమముల వంటి వార్తలు ఈ సంచికలో నివేదించబడ్డాయి.

మన పాఠకులందరూ చదవడానికి సంతోషిస్తారని మరియు చదవండి - ఆనందించండి మరియు చేయండి - అనుభూతి చెందండి అని మాస్టర్ ఎల్లప్పుడూ చెబుతున్నట్లు దానిని అనుసరిస్తారని మేము ఆశిస్తున్నాము.

అభివాదాలతో

సంపాదక వర్గం.

## చెన్నై

తిరుపూరులోని తన జన్మదిన వేడుకల అనంతరం మాస్టర్ ఆగష్టు 3వ తేదీన చెన్నై తిరిగి వచ్చారు. విమానాశ్రయం లో గుమిగూడిన అభ్యాసీలు ఉప్పొంగే ఆనందంతో మాస్టర్ గారికి స్వాగతం పలికారు. ఏదో కారణంచే వారు తప్పనిసరిగా చాలాదూరం నడువవలసి వచ్చింది. మాస్టర్ తన కారువరకూ అంతదూరం ఉత్సాహంగా నడవడం గమనార్హం. తన మార్గంలో ఎదురయ్యే ఏ సవాలైనా అది పెద్దదిగా లేదా చిన్నదిగా కనిపిస్తున్నా వారే విధంగా త్వరితంగా దానికి అనువుగా సర్దుకోవడం అనేది ప్రతీ అభ్యాసీకి ఒక పాఠం వంటిది.





"డాన్ మెమోరీ లేన్" పుస్తకంలో మాస్టర్, జబల్‌పూర్‌లోని తన యుక్తవయస్సు నాటి రోజుల గురించి క్రీస్ట్ చర్చ్ స్కూల్‌లో తాను చదువుకున్న రోజుల గురించి స్పష్టంగా వ్రాసారు. వారు ఏకాంత సంభాషణలలో ఆ రోజులను తరచూ గుర్తుకు తెచ్చుకుంటూ ఉంటారు. అందుచే ఆగష్టు 4వ తేదీన మాస్టర్ చదువుకున్న పాఠశాల ప్రస్తుత ప్రధానోపాధ్యాయులు తనను కలవడానికి రావడం వారికి ఎంతగానో ఆనందకరమైన విషయం.



జబల్‌పూర్, క్రీస్ట్ చర్చ్ బోయ్స్ సీనియర్ సెకండరీ స్కూల్ ప్రధానోపాధ్యాయులు శ్రీ ఎల్.మాథ్యూ, ఉత్తర భారతదేశ చర్చ్‌కు సంబంధించిన ఉన్నతాధికారి, జబల్‌పూర్ డియోసిస్ మరియు సియన్‌ఐ స్కూళ్ళ చైర్మన్ బిషప్ డాక్టర్ పి.సి. సింగ్‌లు కలసి వచ్చారు. మాస్టర్ జబల్‌పూర్ వారి స్కూల్‌లోని తన పాతరోజులను గుర్తుకు తెచ్చుకుంటూ కొంత సమయం వారితో గడిపారు. ఆశ్రమం అంతటా వారు తిరిగి చూసి అక్కడ నెలకొని ఉన్న దివ్య వాతావరణమును గమనించి అక్కడ ఉన్నందుకు తమ సంతోషాన్ని వ్యక్తం చేశారు.



ఆగష్టు 5వ తేదీ రక్షాబంధన్ నాడు పిల్లలతో సహా అభ్యాసీలు చాలామంది తన చేతికి రాఖీలు కడుతుండగా, మాస్టర్ ఎవ్వరినీ నిరుత్సాహపరచకుండా అందరినీ ఆదరించారు. తన గోల్ఫ్ కారులో సాయంత్రం తిరుగుతూ ఉన్నప్పుడు కూడా అక్కడ ఎంతోమంది అభ్యాసీలు మిఠాయిలు ఇవ్వడానికి, రాఖీ కట్టడానికి బారులు తీరి ఉన్నారు. ఆగష్టు 13 నుండి 16 వారాంతంలో ఎందరో అభ్యాసీలు చెన్నై దారిపట్టడం కనిపించింది. 13కృష్ణ జన్మాష్టమి నాడు మాస్టర్ ధ్యానమందిరంలో ఉన్న అభ్యాసీలకు ఎంతో ఆనందాన్ని చేకూరుస్తూ సత్సంగం నిర్వహించారు. ఆగష్టు 15, భారత స్వాతంత్ర్య దినోత్సవ సందర్భంగా సెలవుదినం నాడు మాస్టర్ ధ్యానమందిరంలో సత్సంగం నిర్వహించారు. వేణువాద నిపుణులు సో॥ శశాంక సత్సంగం అనంతరం మాస్టర్ కాటేజ్‌లో తన వేణునాదంతో ఆశ్చర్యాన్ని రేకెత్తించారు.

అది అత్యద్భుతమైన ప్రదర్శన కాగా మాస్టర్‌గారు దానినెంతగానో ఆస్వాదించారు. ఆగష్టు 16నాడు ఉదయం గం.7-10 ని॥ల కల్లా ధ్యానమందిరానికి వచ్చి అభ్యాసీల రాకకై ఓపికగా ఎదురుచూస్తూ ఉన్నారు. 7-25 ని॥లకు సత్సంగం ప్రారంభమయ్యేవరకూ వారు ఎదురు చూడవలసి వచ్చింది. దీనిని స్పష్టీకరిస్తూ ఒక సందేశాన్ని ఇవ్వడం జరిగింది. "అభ్యాసీగా ఉండడం ఒక గొప్ప కానుక; దానికన్నా గొప్పదైన కానుక సత్సంగంలో ఉండడం. మాస్టర్‌గారి సమక్షంలో ఉండడం అనే కానుక మరి దేనితోనూ పోల్చలేనిది. ధ్యానమందిరానికి కనీసం 30 నిమిషముల ముందుగా మాస్టర్‌గారి కన్నా ముందుగా (లేదా ప్రశిక్షకులు) రావడం అనేది





అభ్యాసీ విధి. మాస్టర్‌గారికి లేదా ప్రశిక్షకునికి వేచి ఉండునట్లు చేయడం అనేది మర్యాద కాదు. ముందుగా వచ్చి సత్సంగములో మనకు అనుగ్రహిస్తున్న దివ్యత్వపు కానుకను స్వీకరించుటకు మనలను మనం సంసిద్ధం చేసుకోవలసిన అవసరం మనకెంతో ఉంది." మరుసటి వారం మాస్టర్ వచ్చే ముందుగానే ధ్యానమందిరం దాదాపు నిండి ఉన్నప్పుడు ఈ సందేశము యొక్క ప్రభావాన్ని అనుభూతి చెందాము.

స్వైన్‌ఫ్లూ హెచ్చరికచే మాస్టర్ తన ప్రయాణ ప్రణాళికలను నిలిపి ఉంచారు. భారతదేశ వ్యాప్తంగా అభ్యాసీలు వారిని దర్శించడంతో, అది మాస్టర్‌ను ఎంతగానో తీరికలేకుండా ఉంచడం జరిగింది. వారి కార్యనిర్వాహక పనులు, ప్రశిక్షకులను సిద్ధం చేయడం తన కాటేజ్‌ను చుట్టుముట్టే అభ్యాసీలను కలవడం... ఈ పట్టిక అంతం అవ్వదు. వారి కార్యం కొనసాగుతూనే ఉంటుంది మరియు తన కొరకై తాను ఏర్పరచుకునే ప్రమాణాలు (ఆ విధంగా ఇతరుల కొరకు) మార్గదర్శకమైనవి. వారినుండి కార్యనైతికతను, మరియు తాను చేస్తున్న ప్రతి చిన్న విషయం యెడలనైనా వాటి వివరాల పట్ల వారికి గల శ్రద్ధను నేర్చుకోవలసిన ఆవశ్యకత మనకెంతైనా ఉంది. అభ్యాసీలతో ముఖాముఖీ సంభాషణలలో మాట్లాడిన మాటలలో ముఖ్యమైనవి కొన్ని:

1) టైమ్స్ ఆఫ్ ఇండియా (చెన్నై ఎడిషన్, ఆగష్టు 23, ఆదివారం) లోని ఒక వ్యాసం నందు చెన్నై హైకోర్ట్, వాహనం (కారు / ద్విచక్రవాహనం) మరియు మొబైల్ వాన్‌ను (డ్రైవర్/నడుపువారు వాహనమును నడుపుతూ మొబైల్ ఫోన్‌ను వాడినట్లయితే) అధికారికంగా స్వాధీనం చేసుకోవలసినదిగా ఇచ్చిన ప్రకటనను ప్రస్తావిస్తూ మాస్టర్, తమ వాహనాలను నడిపేటప్పుడు మొబైల్ ఫోన్ వాడకాన్ని అందరికీ నిషేధిస్తున్నానని; ఫోన్‌కాల్‌ను స్వీకరించవలెనన్న వాహనాన్ని రోడ్డు ప్రక్కకు నిలిపి ఉంచి కాల్‌ను తీసుకోవాలని అన్నారు.

2) క్షమించుట మరియు మరచుట : ఒక అభ్యాసీ మాస్టర్‌ను "ఎవరైనా చేసిన తప్పుకు పశ్చాత్తాపపడితే మీరు ఆ వ్యక్తిని క్షమించి మరువగలరా?" అని అడుగగా మాస్టర్ "నేనెల్లప్పుడూ తక్షణమే క్షమిస్తాను; కానీ మరవడం అనేది కేవలం ఆ వ్యక్తి చేతుల్లో ఉంది. ఆ వ్యక్తి ఆ జ్ఞాపకాన్ని కొనసాగిస్తున్నంతకాలం, మరవడం అనేది నాకు సాధ్యం కాదు" అని సమాధానమిచ్చారు.

3) క్రమశిక్షణపై : "క్రమశిక్షణ అంతా స్వీయ-ఆసక్తి, శ్రద్ధనుండి వస్తుంది; క్రమశిక్షణారాహిత్యం అంతా స్వీయ-విచ్చలవిడితనం నుండి వస్తుంది.

# ప్రకటనలు



## భుజించే ముందుగా ప్రార్థన చేయవలసినదిగా మాస్టర్‌గారి అభ్యర్థన.

**మొలీనా ఆశ్రమము, ఆగష్టు 2003**

మనము మన ఆహారం, దాని స్వచ్ఛతల కొరకై ఇప్పటికీ చింతిస్తూ ఉంటాము. నేను మనం తిన్న తరువాత అనారోగ్యం పాలవ్వకుండా ఉండే జీవశాస్త్రపరమైన స్వచ్ఛత గురించి మాట్లాడలేదు. కానీ దాని ఆధ్యాత్మిక పవిత్రత గురించి మాట్లాడుతున్నాను.

బాబూజీ మనకు ఆధ్యాత్మికముగా మంచి జరగడానికి మరియు ప్రతీదానిని రుచికరముగా తయారుచేసే మార్గాన్ని మనకు నేర్పించారు. నీవు తినే ముందుగా ఒక్క నిమిషం ధ్యానించి నీ మాస్టర్‌కు దానిని సమర్పించవలెను అని ఆయన అన్నారు. అలా చేయడం నేనెవ్వరినీ చూడలేదు, ఒక్కరు కూడా... అయితే కేవలం దానిని ప్రయత్నించండి. అది కేవలం శాండ్‌విచ్, లేదా బిస్కట్‌ను అమెరికావారు పిలిచే కుకీ అయినా సరే. కళ్ళు మూసుకుని ఒక్క క్షణం పూజ్య గురువర్యులు దానిని భుజిస్తున్నారనే భావన నివ్వు. అది అమృతం వలే తయారగుటను నీవు కనుగొంటావు. అది ఇకపై భారతీయ ఆహారం కాదు, అది ఇక అమెరికా ఆహారం కాదు, అది ఆహారం కూడా కాదు. అది అమృతం. అమృతం అన్నింటికీ చెందినది. క్రిస్టియన్ అమృతం, హిందూ అమృతం మరియు ముస్లిం అమృతం, బౌద్ధ అమృతం అంటూ ఏదీ ఉండదు. అమృతం దేవతలది.

## స్కాలర్‌షిప్ శిక్షణా కార్యక్రమము - ఇండియా

2009, సెప్టెంబర్ 26 నుండి అక్టోబర్ 2 వరకూ, భారతదేశం కోల్‌కతా ఆశ్రమమునందు అభ్యాసీల కొరకై మొదటి స్కాలర్‌షిప్ శిక్షణా కార్యక్రమమును నిర్వహించనున్నారు. ఈ కార్యక్రమము నివాసితమైనదై, ఇంగ్లీషులో ఉంటుంది.

నూతన మరియు వృద్ధి చెందుతున్న ఆశ్రమములనుండి అభ్యాసీలను ప్రోత్సహించి మిషన్‌లో ఇంకా అదనంగా చురుకుగా పాల్గొనేందుకు, వారి సాధనను క్రమబద్ధంగా చేయుటయే కాక మిషన్‌ను అన్నివిధాలుగా వారి సామర్థ్యం మేరకు సేవించు విధంగా వారిని తయారుచేయుట ఈ కార్యక్రమ ఉద్దేశ్యం.

ఈ కార్యక్రమాన్ని ప్రారంభించుటకు UP తూర్పు, పశ్చిమ బెంగాల్, ఒరిస్సా, ఉత్తర-ఈశాన్య రాష్ట్రాలు, అస్సాం, బీహార్ మరియు జార్ఖండ్, ఉత్తరాఖండ్ మరియు ఛత్తీస్‌ఘడ్ ZIC లు వారి జోన్‌ల నుండి అభ్యర్థులను ఎంపిక చేసి ఈ కార్యక్రమానికై వారి దరఖాస్తులను పంపడం జరిగింది. మొదటగా జరుగబోవు ఈ కార్యక్రమానికి 30-35 మంది అభ్యాసీలను ఎంపిక చేస్తారు.

## రిట్రీట్ సెంటర్ కేటాయింపుల వివరములు

2009, అక్టోబర్ 1వ తేదీ ప్రారంభం నుండి SMSF రిట్రీట్ సెంటర్ల వాడకము నందు మార్పు చేయబడింది.

సోదరీ, సోదర అభ్యాసీలకు విడివిడిగా ఒక నెల విడిచి మరుసటి నెలలో కేటాయింపులు జరుగుతాయి. 2009 అక్టోబర్, డిసెంబర్ అదే విధంగా 2010 ఫిబ్రవరి, ఏప్రిల్, జూన్, ఆగష్టు, అక్టోబర్ మరియు డిసెంబర్ నెలలు ప్రత్యేకముగా సోదరీ అభ్యాసీలకొరకు;

2009 నవంబరు మరియు 2010 జనవరి, మార్చి, మే, జూలై, సెప్టెంబర్ మరియు నవంబర్ ప్రత్యేకముగా సోదర అభ్యాసీల కొరకు;

ముందుగా అనుమతి లభించిన వారందరూ నూతన మార్గదర్శక సూత్రాల అనుసారం తమ తేదీలను తిరిగి మార్పు చేసుకోవలసినదిగా కోరుచున్నాము. వేరుగా ఒక ఈ-మెయిల్‌ను వ్యక్తిగతముగా ప్రతీ ఒక్కరికీ పంపగలము. దీనికి సంబంధిత ప్రశ్నలను ఈ-మెయిల్ ఐడికి పంపవచ్చును. retreat@sahajmarg.org రిట్రీట్స్ ఏ సమయంలోనూ పిల్లలకు అనుమతి నివ్వబడదనే విషయాన్ని గుర్తించగలరు.

## క్రెస్ట్ మూడవ వార్షికోత్సవం



ఆగష్టు 9న జరిగిన బెంగుళూరులోని క్రెస్ట్ 3వ వార్షికోత్సవం బెంగుళూరు నుండి వచ్చిన వాలంటీర్లు, ఫెసిలిటేటర్లు మరియు అధ్యాపకుల సమావేశంతో ప్రారంభమైంది. మాస్టర్ బెంగుళూరులోని క్రెస్ట్‌ను 2006 ఆగష్టు, 9న మొదటిసారిగా రెండువారాల చర్చా సమావేశంతో ఆరంభించారు.

ఉదయం సత్సంగంతో ప్రారంభమై మధ్యాహ్న భోజనంతో ముగిసిన ఈ సమావేశానికి సుమారు 110 మంది అభ్యాసీలు హాజరయినారు. ఈ సమావేశంలో క్రెస్ట్‌లో నిర్వహించబడుతున్న వివిధ కార్యక్రమాలపై ఒక నివేదికను క్రెస్ట్ డైరెక్టర్ ఆర్.జగన్నాధన్ సమర్పించారు.

"మిషన్‌లో సేవ – దాని వివిధ అంశాలు" అనే అంశంపై ఒక జ్యూరీ సభ్యుల చర్చా కార్యక్రమం నిర్వహించబడింది. ఈ జ్యూరీలో నిపుణులు, సో॥ భాస్కరరావు, సో॥ కె.టి. మంజునాథ్ మరియు సో॥ జి.జి. సుబ్రహ్మణ్యలు ఉండగా సో॥ బి.శ్రీనివాస్, మధ్యవర్తిగా వ్యవహరించారు. అంశంలోని విభిన్న విషయాలు వెలికిరాగా, జ్యూరీ నిపుణులు వాటిపై తమ భావాలను వ్యక్తపరిచారు. శ్రోతలు ప్రశ్నలను లేవనెత్తి వాటిని స్పష్టపరచమని కోరారు. క్రమబద్ధమైన సాధన, సేవ చేయునపుడు సంపూర్ణ శరణాగతి ప్రాముఖ్యతల విశేషణ ఈ చర్చా కార్యక్రమంలో జరిగింది.

తదుపరి నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమంలో భక్తిగీతం, వేణుగానం "వాస్తవమైన విలువ" అనే అంశంపైన నాటికను ప్రదర్శించారు.

అసిస్టెంట్ డైరెక్టర్ సో॥ ప్రమోద్ జోష్రి వందన సమర్పణ గావించారు. మాస్టర్ యెడల ప్రేమ మరియు సేవాధర్మంతో నిరంతరం పనిచేయాలని ప్రతీ ఒక్కరూ నూతనోత్సాహమును పొందారు.

## రాంఘర్, జార్ఖండ్ - ధ్యానమందిర ప్రారంభోత్సవం

ఆగష్టు 8వ తేదీ, శనివారం రాంఘర్ సెంటర్ అభ్యాసీలకు చాలా ఆనందమైన సమయం. మాస్టర్ గారి కృపవలన సో॥ రాజ్‌నాథ్ తివారి ధ్యానమందిరాన్ని జోనల్ ఇన్‌ఛార్జి సో॥ జి.యం. భట్నాగర్ మరియు వివిధ సెంటర్ల నుండి విచ్చేసిన అభ్యాసీల సమక్షంలో ప్రారంభించారు. సో॥ రాజ్‌నాథ్ తివారి సహజమార్గంలో 1970 నుండి సాధన చేస్తున్నారు. ఈ కార్యక్రమం తదుపరి సత్సంగం నిర్వహించారు.

ఉదయం అల్పాహారం తర్వాత "అభ్యాసీల మౌలిక శిక్షణ" కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ధ్యానము, నిర్మలీకరణ, ప్రార్థన మరియు నిరంతర స్మరణ అనే నాలుగు ముఖ్యాంశాలపైన చర్చ జరిగింది. సో॥ పరమానంద పాండే, సోదరి అల్పన తివారీలు అధ్యాపకులుగా వ్యవహరించారు. రెండవ సమావేశంలో రాంచి సెంటర్‌నుండి విచ్చేసిన సోదరి అనిత తివారీ అభ్యాసీలకు క్విజ్‌ను నిర్వహించారు. తదుపరి "మాస్టర్ అంటే ఎవరు" అనే విషయంపై వీడియోను ప్రదర్శించారు.

అదే రోజు మరొక హాల్‌లో జోన్ 17కు చెందిన ప్రశిక్షకుల సమావేశం జరిగింది. తిరుపూర్‌లో జరిగిన ప్రశిక్షకుల సమావేశం దరిమిలా ప్రశిక్షకుల ప్రవర్తనా నియమావళి, నెలవారీ, జోనల్ నివేదికల క్యాలెండర్, వృద్ధి చెందుతున్న సెంటర్ల కార్యక్రమాలు SMRTI's ప్రోగ్రాములు, అధ్యాపకుల అభివృద్ధి, VBSE మరియు Echoes వార్తా పత్రికలు ముఖ్యాంశాలుగా చర్చ జరిగింది. సాయంత్రం సత్సంగం తర్వాత పిల్లలు భక్తి గీతాలను ఆలపించారు.

రెండవరోజు కార్యక్రమం ఉదయం సత్సంగంతో మొదలయింది. సత్సంగం తర్వాత ఓపెన్‌హౌస్‌ను నిర్వహించారు. దానికి 30 మంది హాజరైనారు. వారిలో 15 మంది కొత్త అభ్యాసీలుగా చేరగా మరి ఐదుగురు త్వరలో మిషన్‌లో చేరగలరని భావిస్తున్నారు. ఈ రెండు రోజుల కార్యక్రమానికి సుమారు 200 మంది అభ్యాసీలు హాజరైనారు.

## గోదావరి ఖని, ఎ.పి. - భండారా నుండి నేర్చుకున్న పాఠాలు

గోదావరి ఖని సెంటర్లో ఆగష్టు 9, 2009వ తేదీన "ఫుల్ డే" ప్రోగ్రాం జరిగింది. ఈ కార్యక్రమంలో దాదాపు 125 మంది అభ్యాసీలు పాల్గొన్నారు. తిరుపూర్‌లో జరిగిన మాస్టర్‌గారి జన్మదిన వేడుకలను మరియు వేడుకల నుండి నేర్చుకున్న పాఠాలలోని అనుభవాలను పంచుకోవడంపై దృష్టి సారిస్తూ ఈ కార్యక్రమం జరిగింది.

అభ్యాసీలు వ్యక్తపరిచిన సాధారణ అనుభవాలు మరియు నేర్చుకున్న పాఠాలు సంగ్రహముగా ఇక్కడ ఇవ్వబడ్డాయి:

★ వ్యక్తిగతముగా స్వేచ్ఛగా మాస్టర్‌గారిని కలవలేకపోయినప్పటికి భండారాలో అధిక సమయం వారితో అంతర్గత సాన్నిహిత్యానుభూతి చెందారు.

★ భండారానుండి తిరిగి వచ్చిన తర్వాత హృదయంలో తీవ్రమైన తపన, ప్రాపంచిక విషయాలపై నున్న అనుబంధము తగ్గింది.

★ భండారా తదనంతరం వ్యక్తిగత మరియు సామూహిక ధ్యానంలో ప్రగాఢ ప్రశాంతతను అనుభూతి పొందారు.

★ భండారా వద్ద కొద్దిమంది అభ్యాసీలు ఎక్కువ పనిని, మంచి టీమ్ వర్క్‌తో పూర్తిచేయు విధానం ఎంతో అభినందించదగినది. టీమ్‌వర్క్ యొక్క అదే ఉత్సాహాన్ని స్థానికంగా కూడ ప్రతిబింబించాలనే ఆకాంక్షను వ్యక్తపరిచారు.

★ తిరుపూర్‌లో వ్యక్తమైనట్లుగా, స్థానికులు మరియు ఇతర సెంటర్ల అభ్యాసీలు అనే తారతమ్యం లేకుండా నిజమైన సోదరభావాన్ని నేర్చుకోవలసిన ఆవశ్యకతను ప్రతీ ఒక్కరూ వెలిబుచ్చారు.

# అఖిలభారత వ్యాసరచన కార్యక్రమం

మాస్టర్‌గారు, పిల్లలు మరియు యువకుల యెడల అత్యంత శ్రద్ధ వహిస్తున్నారు. ఎందువలనంటే వారు భవిష్యత్‌ను తీర్చిదిద్దే పునాదిరాళ్ళ వంటివారు కనుక. ఆగష్టు 12, 2009వ తేదీన ఐక్యరాజ్య సమితి యువజన దినోత్సవాన్ని పురస్కరించుకొని, విద్యాసంస్థలు మరియు శ్రీ రామచంద్రామిషన్ సెంటర్స్ లోను అఖిల భారత వ్యాసరచనలను నిర్వహించారు. ఈ వ్యాసరచనలను శ్రీరామచంద్రా మిషన్, ఐక్యరాజ్యసమితి సమాచార కేంద్రం (ఇండియా మరియు భూటాన్) కలిసి సంయుక్తంగా నిర్వహించాయి. పిల్లలు మరియు యువకులు ప్రేమ, సహనం మొదలైన విలువల గురించి ఆలోచించే విధంగా వారిని ఉత్సాహపరచడానికి మరియు ప్రేరేపించడానికి ఈ వ్యాసరచనను నిర్వహించారు. "మానవాళి అంతా ఒక్కటే" అనే లక్ష్యాన్ని సాధించడానికి, భాషాపరమైన అడ్డుగోడలను అధిగమించడానికి ఈ వ్యాస రచనను 13 ప్రాంతీయ భాషలలో నిర్వహించారు. దేశవ్యాప్తంగా దీనిని స్కూల్స్ మరియు కాలేజీలలో ఎంతో ఉత్సాహంతో స్వీకరించారు.

**కేరళ**లో వివిధ సెంటర్లనుండి వచ్చిన 140 మంది వాలంటీర్లకు కేరళలోని అలూవాజోనల్ ఆశ్రమంలో శిక్షణనిచ్చారు. రాష్ట్రంలో వివిధ ప్రాంతాలలో నున్న సుమారు 1000 స్కూల్స్ మరియు కాలేజీలు ఈ కార్యక్రమంలో పాల్గొన్నాయి. దీనికి సంబంధించిన ప్రకటనలను ప్రస్ఫుటంగా కనపడేటట్లు ప్రదర్శించారు. చాల సరళంగాను, ఆలోచనలను రేకెత్తించేవిగా ఉన్న అంశాలు. విద్యార్థులలో, తల్లిదండ్రులలో, అధ్యాపకులలో ఆహ్లాదాన్ని, ఉత్సుకతను రేకెత్తించి, వారిలో చాలామంది తాము మిషన్ గురించి మరింతగా తెల్సుకోవాలని అనుకుంటున్నామని కోరారు.

పిల్లలలో విలువలను పెంపొందించడానికి తదుపరి కార్యక్రమాలను నిర్వహించమని కొన్ని స్కూల్స్‌వారు అభ్యర్థించారు. వాలంటీర్లు ఈ కార్యక్రమమునకు సంబంధించిన సమాధాన పత్రాలను స్వీకరించే పనిలో ఉన్నారు. సెప్టెంబర్‌లో అలూవాలోని జోనల్ ఆశ్రమంలో ఒక ప్రాంతీయ స్థాయి విలువల ఎంపిక జరుగుతుంది. వీటిలో ఎన్నికైన వ్యాసాలను జాతీయ స్థాయిలో విలువల ఎంపికకు పంపుతారు.





**అహ్మదాబాద్**లో 203 విద్యాసంస్థలు పాల్గొన్నాయి. సుమారు 9700 వ్యాసాలు గుజరాతీ, హిందీ మరియు ఇంగ్లీషులో ఉన్నాయని భావించారు. ఈ సెంటరును 6 భౌగోళిక ప్రాంతాలుగా విభజించారు. వాలంటీరు టీము లు ఈ కార్యక్రమానికై కేటాయించిన పనికి కృషి చేస్తున్నాయి. అహ్మదాబాద్ సెంటర్లులో మొట్టమొదటి సారిగా ఈ కార్యక్రమాన్ని చేపట్టగా, దానికి అత్యంత ప్రముఖమైన సంస్థల నుండి మంచి స్పందన లభించింది.

**వడోదర** సెంటర్‌లో సుమారు 56 విద్యాసంస్థలు, 5700 మంది ఆసక్తి గల విద్యార్థులు, అత్యంత ఉత్సాహంతో ఆనందంగా పాల్గొన్నారు. 20 మంది అంకితభావంతో నున్న వాలంటీర్ల టీమ్ ఈ బృహత్ కార్యక్రమానికి ముందుగానే ప్రణాళికను వేసారు. వ్యాసరచన ఇంగ్లీషు, హిందీ మరియు గుజరాతీ భాషలలో నిర్వహించారు. ఈ వ్యాసం యొక్క విలువల ఎంపిక విధానం శరవేగంగా ప్రారంభం అయ్యింది.

దక్షిణ **కర్ణాటక**లో తమ విద్యార్థులు ఈ కార్యక్రమంలో పాల్గొనేందుకు ప్రేరణను కలిగించడానికి, వివిధ సంస్థలను ఈ కార్యక్రమమును నిర్వహించవలసినదిగా ప్రోత్సహించడానికై రాష్ట్రవ్యాప్తంగా సుమారు 50–60 మంది వలంటీర్లు అనేక స్కూల్స్‌ను, కాలేజీలను సందర్శించారు. ఈ సంస్థల నుండి మంచి స్పందన లభించింది. (ముఖ్యంగా స్కూల్స్ నుండి, ఈ కార్యక్రమంలో పాలు పంచుకోవడానికి వారు సంతోషం వ్యక్తపరిచారు. ఎందువల్లనంటే వారు వారి పిల్లలకు ఈ విలువలను ప్రబోధించే మార్గాల కొరకు ఇప్పటికే ఎదురుచూస్తున్నారు.) ప్రస్తుతం, దక్షిణ కర్ణాటక వ్యాప్తంగా ఉన్న సుమారు 600 స్కూలు మరియు కాలేజీలు ఈ కార్యక్రమంలో పాల్గొన్నాయి. పాఠశాల రాష్ట్ర మరియు జాతీయ స్థాయిలో ఉత్తమ వ్యాసాలను గుర్తించడానికి తొందరలో విలువల ఎంపిక విధానం ప్రారంభం కాగలదు.

## చిత్తనూర్, ఎ.పి., సెంటర్ పెరుగుదల

ఆంధ్రప్రదేశ్‌లోని మహబూబ్‌నగర్ జిల్లాలో చిత్తనూర్ ఒక చిన్న గ్రామం. ఈ సెంటర్ 1991లో ఇద్దరు అభ్యాసీలతో ప్రారంభమైంది. ఇప్పుడు ఇక్కడ 35



కన్న ఎక్కువ అభ్యాసీలు ఉన్నారు. వారిలో చాలామంది దినభత్యానికి పనిచేయు వ్యవసాయ కార్మికులు. అభ్యాసీల సంఖ్య పెరుగుతున్న కారణంగా, ఒక అభ్యాసి నివాసంలో స్థలం సరిపోవుట లేదు. ఈ అవసరాన్ని దృష్టిలో పెట్టుకుని ఇద్దరు అభ్యాసీలు ఒక చిన్న స్థలాన్ని ప్రభుత్వం నుండి కొని మిషన్ కార్యక్రమాలను నిర్వహించేందుకు హాలును (18×30 అడుగుల) నిర్మించడానికి పూజ్య గురుదేవుల అనుమతిని తీసుకున్నారు. ఒక సంవత్సరం తర్వాత హాలు నిర్మాణం పూర్తయినది. పూజ్యగురుదేవులు ఆగష్టు 16, 2009వ తేదీ ఆదివారం నాడు మొదటి సత్సంగం నిర్వహించడానికి అనుమతినిచ్చారు. ఆరోజు మహబూబ్‌నగర్ జిల్లాలోని అభ్యాసీలందరకూ ఎంతో సుదినం. ఎందువల్లననగా ప్రత్యేకంగా మిషన్ కార్యక్రమాలు నిర్వహించడానికి మహబూబ్‌నగర్ జిల్లాలో ఇదే మొదటి భవనం. జిల్లాలోని వివిధ ప్రాంతాలనుండి సుమారు 75 మంది అభ్యాసీలు ఈ కార్యక్రమానికి హాజరయినారు. వారందరూ ఆ రోజంతా వివిధ కార్యక్రమాలలో పాల్గొంటూ, సహజమార్గం యెడల వారి అవగాహనను పెంపొందించుకుంటూ అక్కడే గడిపారు. చిత్తనూరులోని ధ్యానమందిరం వంటి కట్టడాన్ని అతి తక్కువ వనరులతో రూపొందించడం సాధ్యపడడానికి అభ్యాసీల ప్రేమ, విశ్వాసం మరియు నిష్కపటమైన ప్రయత్నాల ఆసరా ఒక ప్రధాన ఉదాహరణగా నిలిచిందని ఒక వక్త సముచితంగా సంభాషించారు.

శ్రీ రామ చంద్ర మిషన్®
# ఎఖోస్ ఇండియా
జోనల్ కార్యక్రమములు
సెప్టెంబర్ 2009 | సభ్యులకు మాత్రమే | సంపుటి 2 సంచిక 5

## మంగళూరులో నిర్వహించిన వర్క్‌షాపు



మంగళూరులో సో॥ మోహన్‌దాస్ ఆగష్టు 9,2009 ఆదివారం ఒక వర్క్‌షాప్ ను నిర్వహించగా, దాదాపు 35మంది అభ్యాసీలు దీనిలో పాల్గొన్నారు.

సత్సంగ్ తరువాత మాస్టర్‌గారి "విధి మరియు బాధ్యత" అనే డి.వి.డి.ని చూపించారు. తరువాత భండారాలలో పాల్గొనవలసిన ప్రాముఖ్యతను మరియు ఆ స్థితిని నిలుపుకోవడానికి, దానిని గుర్తుంచుకోవలసిన ఆవశ్యకత ను స్పష్టం చేశారు.

సౌశీల్య నిర్మాణం చాలా ముఖ్యమైనదని విశదీకరిస్తూ, ఆయన దశాదేశమైన "ఇతరులలో ప్రేమ మరియు పవిత్రతా భావమును కలిగించే విధంగా నీ జీవితమును మలచుకొనుము"ను పాటించవలసినదిగా అన్నారు. గమ్యం దిశగా మన నైతిక ప్రవర్తనలో మార్పు రావడానికి, మన సంకల్పాన్ని తప్పక ఉపయోగించాలి.

మానవవికాసంలో గురువర్యుల పాత్ర మరియు క్రమబద్ధమైన సాధన అనే ఇతర అంశాలపై చర్చ జరిగింది. రాత్రి ప్రార్థన ధ్యానం సరిగ్గా చేసే పద్ధతిని విపులంగా చెప్పారు. సెంటర్‌లో మిషన్ అభివృద్ధికై ముందుకు సాగడానికి సరిక్రొత్త ఆలోచనలు కలిగించుటకై ఒక సామూహిక చర్చను జరిపారు.

## భోపాల్-మధ్యప్రదేశ్‌లోని ప్రశిక్షకుల సమావేశం

ఈ సమావేశం తొమ్మిది సంవత్సరాల తరువాత మరల ఆగష్టు 15, 2009న నిర్వహించబడింది. ప్రశిక్షకుల పనులకు సంబంధించిన చాలా ముఖ్యమైన విషయాలను పునః పరిశీలించి రాబోయే నెలలో చేయవలసిన వాటిపై నిర్ణయం తీసుకొనబడినది.

- ప్రశిక్షకుల వ్యక్తిగత సాధన మరియు వారి అనుభవంపై దృష్టి సారించారు.
- మిషన్‌లో భావవ్యక్తీకరణను తేలికగా అందించుటకై ఈ-మెయిల్ వాడకం యొక్క ఆవశ్యకతను ప్రాముఖ్యీకరించారు.
- జోన్ నందు SMRTI కార్యక్రమాలకు రూపకల్పన చేయడం, మరియు జరుగబోవు జోన్ కార్యక్రమాల పునఃపరిశీలన జరిగింది.
- హెడ్‌క్వార్టర్స్ వారు విడుదల చేసిన PPT పత్రంలోని "సెక్యూరిటీ గైడ్‌లైన్స్ 2008" యొక్క ఆచరణను పాల్గొన్నవారికి విశదీకరించడమైనది.
- సో॥ వికల్ప్ ZIC, రకరకాల కార్యక్రమాలను నిర్వహించడంలో CIC భూమిక, వివిధ ఆశ్రమాల నిర్మాణ పనులను పూర్తిచేయడం, కార్పస్ సభ్యత్వం, ఓపెన్‌హౌస్‌లు, శిక్షణ కార్యక్రమాలు, మారుమూల సెంటర్లకు ప్రశిక్షకుల పర్యటన, ప్రతినెల జరిగే ప్రశిక్షకుల సమావేశంలాంటి అనేక విషయాలను పునఃపరిశీలన చేశారు.
- సో॥ సచిన్ సిన్హా "ది విజన్ ఫర్ ద జోన్" పై ఇచ్చిన సమర్పణ భవిష్యత్తుపై దూరదృష్టిని పెంపొందించుకోవడానికి సహాయకారి అయ్యింది.

## ఇండోర్

ఇండోర్ సెంటర్‌లో జులై 5వ తేదీ ఆదివారం "మానవులలో పరివర్తన" పై ఒక ప్రత్యేక కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి సంబంధిత విభిన్న అంశాలపై వక్తలు మాట్లాడారు. సో॥ సిన్హా "అంతర్గత ప్రయాణం" అను



అంశంపై మాట్లాడుతూ క్రింది స్థాయి నుండి ఉన్నతస్థాయి పురోగతికి సాధన మనకు ఏ విధంగా సహాయపడ గలదో చెప్పారు. ప్రపంచంలో మార్పు రావాలనే వారి స్వప్నంలో ఒక భాగంగా మారడానికి ప్రేమ మరియు సోదరభావం పెంపొందించుకునే భావన యొక్క ప్రాముఖ్యత ను సో॥ శ్రీవాత్సవ మాట్లాడారు. సో॥ అవినాష్ మరియు సో॥ రాకేష్‌లు "మాస్టర్ పట్ల ప్రేమ" ను ఆధ్యాత్మిక ప్రగతికి త్వరితమైన మార్గంగా మాట్లాడారు. ప్రేమను దాని సరియైన సహజమైన విషయం వైపు మార్చవలెను-అది దైవమే. సో॥ వికల్ప్ ZIC పవర్‌పాయింట్ ప్రజంటేషన్స్, స్వల్ప నిడివిగల చిత్రాలు, మరియు నూతన రీతిలో గల క్విజ్, ఇలా ఎన్నో ప్రోత్సాహకరమైన అంశాలతో కార్యక్రమాన్ని ముగించారు. పాల్గొన్నవారికి ఒక ముఖాముఖీ కార్యక్రమం కూడా ఆధ్యాత్మిక ప్రగతిలో సహాయం అందించింది. 400 మంది అభ్యాసీలు ఈ సదస్సుకు హాజ రయ్యారు. ఫుల్‌డే కార్యక్రమాలలో కన్నా అధికసంఖ్యలో హాజరు కావడం గమనార్హం.

## అభ్యాసీల శిక్షణా కార్యక్రమం, నాగ్‌పూర్, మహారాష్ట్ర

2009, జూన్ 28, నాగపూర్ సెంటర్‌వారు విదర్భప్రాంతంలోని అభ్యాసీల కొరకై ఒకరోజు SMRTI, అభ్యాసీల ప్రాథమిక శిక్షణా కార్యక్రమమును నిర్వహించారు. ఈ కార్యక్రమమును నిర్వహించుటకై నాసిక్ సెంటర్‌కు చెందిన సోదరి అనసూయ రామచంద్రన్‌ను ఆహ్వానించారు.

నాగ్‌పూర్ మరియు సమీపంలోని ఏడు కేంద్రాలనుండి సుమారు 30 మంది అభ్యాసీలు హాజరైన ఈ సదస్సులో, రోజంతా అభ్యాసీల ఉత్సాహాన్ని నిలిపి ఉంచేందుకు ఎంతో నైపుణ్యాన్ని కలగలిపి ముఖాముఖీ కార్యక్రమమును నిర్వహించారు.

సమస్యా-సమాధానం అనే సదస్సులో సోదరి అనసూయ, కొత్తగా చేరిన అభ్యాసీలను కలవరపెట్టే సమస్యలకు సమాధానం చెప్పారు. శ్రోతలనుండి స్పందన చాలా బాగుండడమే కాక, ఫీడ్‌బ్యాక్ ఫామ్స్‌లో వారి ఆలోచనలను, అనుభవాలను వ్యక్తం చేశారు. కార్యక్రమంలోని అంశాన్ని అభ్యాసీలందరూ మెచ్చుకుని క్రమబద్ధంగా తరచూ ఇటువంటి కార్యక్రమముల నిర్వహణ యొక్క ఆవశ్యకతను వెలిబుచ్చారు. మన సాధనలో సంవత్సరకాలం పైబడిన వారికి కూడా ఇటువంటి కార్యక్రమాన్ని నిర్వహించాలనే కోరికను మరికొందరు తెలిపారు.



# ఉత్తర కర్ణాటక ఓపెన్‌హౌస్ సదస్సులు

ఉత్తర కర్ణాటక గత రెండు నెలలలో చాలా ఓపెన్‌హౌస్ సదస్సులు నిర్వహించారు. ఈ సదస్సులు బయదాగి, హవేరి, రాణిబెన్నూర్, గదగీ మరియు గుల్‌బర్గాలో నిర్వహించబడ్డాయి. సోదరులు కషమ్‌పుర్‌కర్, గజేంద్ర, సోదరి సుజాత సహజమార్గం, మాస్టర్లు, మిషన్, మెథడ్‌లకు సంబంధించిన విషయాల గురించి మాట్లాడారు. ఈ సదస్సులకు స్పందన బాగుంది. చాలామంది సహజమార్గ పద్ధతిలో చేరడానికి వారి ఆత్రుతను తెలియచేసారు.



జూలై 5న గుల్‌బర్గా మదర్ థెరిస్సా డి.ఇడి. కాలేజీలో సోదరులు గౌతమ్ అలిపూర్ మరియు సోదరులు మహేష్ దేశ్‌పాండే కార్యక్రమాన్ని నిర్వహించారు. దాదాపు 100 మంది విద్యార్థులు దీనిలో పాల్గొన్నారు. వారందరూ విషయాలను శ్రద్ధగా విని, అడిగిన ఎన్నో ప్రశ్నలతో ముందుకు రాగా వక్తలు వాటన్నింటికీ సమాధానమిచ్చారు.



రాణిబెన్నూర్ నుంచి దాదాపు 20 కి.మీ.ల దూరంలో హవేరి జిల్లాలోని **బయదాగి**లో MDH స్కూల్ ఆవరణయందు నిర్వహించిన ఒక ఓపెన్‌హౌస్‌లో 25 నుంచి 30 మంది పాల్గొన్నారు. వారిలో చాలామంది ఉపాధ్యాయ వృత్తిలో ఉన్నారు. సహజమార్గంవంటి మార్గాలను అనుసరిస్తూ సంఘంలో విలువలను వెనుకకు తీసుకురావచ్చునంటూ ప్రధానోపాధ్యాయురాలు నిశితదృష్టితో మాట్లాడారు. సిద్ధాంతపరమైన ఉపోద్ఘాతం తరువాత సదస్సుకు హాజరైన వారందరు తప్పనిసరిగా నిజంగా సాధనను మొదలు పెట్టవలసినదిగా ఆమె నొక్కి చెప్పారు.




హుబ్లీకి దాదాపు 25 కి.మీ. దూరంలో వున్న **హవేరి**లోని సమ్మ్యాదయ భవనమందు జూన్ 27న సోదరి సుజాత కేశవ ఒక ఓపెన్‌హౌస్‌ను నిర్వహించారు. దాదాపు 25 నుంచి 30 మంది దీనిలో పాల్గొన్నారు. ముఖ్యంగా స్త్రీలు మరియు కొద్దిమంది పురుషులతో ఉన్న చిన్న సమావేశం అది. దావణగెరేకు చెందిన యువ అభ్యాసీ ఒకరు వినాయక సహజమార్గంలోని తన అనుభవాలను పంచుకుంటూ, మార్పుపై మాస్టరుగారి దృష్టిని గూర్చి స్పష్టముగా వివరించారు. ఈ అభ్యాసీ తనకు వున్న ఆ ప్రాంతపు పరిచయాలతో అక్కడివారిని ఈ కార్యక్రమానికి వచ్చేటట్లు చేశారు. ఈ కార్యక్రమాన్ని హవేరిలో ఇన్ఫర్మేషన్ ఆఫీసర్‌గా పనిచేస్తున్న సోదరులు మాయచార్ చాలా సమర్థవంతంగా నిర్వహించారు.




**రాణిబెన్నూర్,** హవేరీ జిల్లా నుండి సుమారు 40 కిలోమీటర్ల దూరంలో ఉండి హవేరీ జిల్లాలో ఒక ముఖ్యప్రాంతంగా ఉంది. యువకులు మరియు యువ వ్యాపారులు ముఖ్యంగా సభ్యులుగా వున్న ఇక్కడి JCI (Junior Chamber International) వారి సహకారంతో ఒక ఓపెన్‌హౌస్ నిర్వహించబడింది. దాదాపు 35 మంది పాల్గొన్న ఈ కార్యక్రమంలో చాలామంది JCI సభ్యులు పాల్గొన్నారు. ధ్యానం–సహజమార్గ పద్ధతి అనే విషయం మీద కార్యక్రమం జరిగింది. JCI ప్రెసిడెంట్ అయిన ఒక మహిళా డాక్టర్ తన ముగింపు ఉపన్యాసంలో ధ్యానం యొక్క ప్రధానమైన అంశాన్ని అంగీకరిస్తూ, ఈ రోజులలో మానవుల పరివర్తన ఆవశ్యకత ఉందన్నారు.

**గుల్బర్గా**లో జూలై 6న సోదరి హరికుమారి చావదా ఇంటిలో ఒక సమావేశాన్ని (హోమ్ గాదరింగ్) నిర్వహించారు. 19 మంది ఈ కార్యక్రమాలలో పాల్గొన్నారు. వీరిలో చాలామంది గుజరాతీవారు. సోదరి హరికుమారి సహజమార్గాన్ని పరిచయం చేశారు. సోదరి లక్ష్మీచావదా, ఆధ్యాత్మికం ఎందుకు, సహజమార్గం ఎందుకు, సజీవ గురువు యొక్క ప్రాముఖ్యత అన్న విషయాలపై మాట్లాడారు. సోదరి రమోలా చావదా క్లీనింగ్ గురించి మాట్లాడారు. కుటుంబ తరహా వాతావరణం అక్కడ నెలకొన్నది. అందరికి గుజరాతీ భాష రావడం వల్ల ఉపన్యాసాలు అన్నీ గుజరాతీ భాషలో ఇచ్చారు.

> నీకు ఏదైనా కష్టం లేదా చిక్కుసమస్య, లేదా మానసిక భావోద్వేగం యొక్క భరించలేని తీవ్రత ఎదురైనపుడు, ఏ ప్రదేశంలో ఉన్నా, ఏ సమయంలోనైనా సరే వారికి కేవలం దానిని నివేదించు, అప్పుడది ఒక్కసారిగా వీడిపోతుంది.
>
> దజ్ స్పీక్స్ బాబూజీ, పేజీ నెం.32



శ్రీ రామ చంద్ర మిషన్®
ఎఖోస్ ఇండియా
జోనల్ కార్యక్రమములు
సెప్టెంబర్ 2009 సభ్యులకు మాత్రమే సంపుటి 2 సంచిక 5

## VBSE ఇనిషియేటివ్ - సోలాపూర్, మహారాష్ట్ర



సోలాపూర్ సెంటర్‌వారు VBSE ను 1 నుండి 7 తరగతులవారికి SMRTI ఆధారిత పాఠ్యాంశము ద్వారా బోధించుటకై నూతనంగా ఒక కార్యక్రమమును మొదలుపెట్టుటకు చొరవతీసుకున్నారు. ఇది ఒక సంవత్సర కాలంలో ప్రతీ నెలలో ఒక ఆదివారం తరగతులను నిర్వహిస్తూ పూర్తిచేస్తారు.

12 జూలై 2009 సింధూవిహార్ ప్రాంతంలో నివసించే పిల్లలందరినీ ధ్యాన మందిరానికి తీసుకువెళ్ళారు. వృత్తిరీత్యా ఉపాధ్యాయులైన సోదరి షుభద మరియు సోదరి ఛాయలు 59 మంది పిల్లలను, కష్టించి పనిచేయుట ఐక్యమత్యం, సోదరభావం, స్నేహం మరియు పంచుకోవడం ఉపయోగాలను వీడియోకథల ద్వారా నేర్పించారు. ఈ కార్యక్రమంలో సోదరి స్నేహాల్ వారికి తోడ్పడ్డారు. పిల్లలను వారికి చూపిన కథలలోని నీతిని వివరించమని అడుగగా కథలలో దాగి ఉన్న నిగూఢార్థాన్ని పెద్దవారికన్నా ప్రభావ వంతముగా వారు వివరించగలరని వారికిచ్చిన అవకాశం ద్వారా చూపడం ప్రతీ ఒక్కరినీ ఆశ్చర్యచకితులను చేసింది.

ప్రతిరోజూ శారీరిక వ్యాయామం చేయవలసిన ఆవశ్యకత యొక్క ప్రాముఖ్యాన్ని కూడా స్పష్టీకరించగా, దానికి విద్యార్థులు సానుకూలంగా స్పందించారు. వచ్చే నెలలో యువత విభాగానికి చెందిన వలంటీర్లు నిర్వ హించే శారీరిక శిక్షణా కార్యక్రమములో తమ పేర్లను నమోదు చేసుకున్నారు.

ఈ సమావేశంలో పిల్లల ఉత్సాహం, వలంటీర్లలో భావితరాల సంరక్షణకై నిరంతరం కొనసాగే విధంగా ఇటువంటి సమావేశాలకు ప్రణాళిక వేసి, నిర్వహించవలెనన్న ప్రేరేపణను కలిగించింది.

పిల్లలందరూ కూడా ఇంకా అభ్యాసీలు కానటువంటి కుటుంబాలకు చెందిన వారైనప్పటికీ వారందరూ ఆంగ్లంలో మిషన్ ప్రార్థనను నేర్చుకోవడం గమనించడం మనఃపూర్వకం అనిపించింది.

## రెసిడెన్షియల్ - జోనల్ ఆశ్రమము, తూముకుంట, హైదరాబాద్

2009 ఆగష్టు, 7వ తేది శుక్రవారం నుండి 9వ తేదీ ఆదివారం వరకు సాధనలో అయిదు సంవత్సరాలు పూర్తిచేసిన వారి కొరకు ఒక రెసిడెన్షియల్ కార్యక్రమమును నిర్వహించడం జరిగింది. తీవ్రమైన పోటీతో కూడిన ఆధునిక కాలంలో సహజమార్గ జీవన విధానమును సమీక్షించడానికి అవలోకనము చేసుకోవడానికి అభ్యాసీలకు ఈ క్యాంప్‌లోని విషయాలు వీలు కలిగించాయి. నిర్దేశించిన విధంగా, క్రమం తప్పక సాధనను చేయవలసిన ప్రాముఖ్యతను అమలుపరచుటకు చిన్నచిన్న విభాగాలుగా ఏర్పడి అరమరికలు లేకుండా చర్చించుకుని, సాధనను మక్కువతో, అంకిత భావనతో, చేయడానికై వ్యక్తిగత ప్రణాళికా చర్యలను వెలికి తీసుకురావడానికి ఈ క్యాంప్‌ను నిర్వహించారు.

తమ సాధనను క్రమబద్ధంగా కొనసాగించడానికి ఎదుర్కొంటున్న వత్తిడితో కూడిన జీవనశైలి, రాత్రిపూట డ్యూటీలు, వైఖరికి సంబంధించిన సమస్యలు, సంసిద్ధత లేకపోవడం లేదా సోమరితనంవంటి సమస్యలు గల యుక్త వయస్సులోని అభ్యాసీలు పద్దెనిమిదిమంది ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

సహజమార్గ జీవన విధానాన్ననుసరిస్తూ ఆశ్రమంలో అందరూ కలసిమెలసి ఉండి సహజమైన రీతిలో తమ అంతర్గత భావాలను, సమస్యలను పంచుకున్నారు. అలా ఎటువంటి అరమరికలు లేకుండా ఉన్నందున తమ సమస్యలకు తమంతట తాముగా పరిష్కారాలను పొందడానికి సహాయ పడింది. ప్రశాంతమైన వాతావరణంలో వ్యక్తిగత సిట్టింగులు నిర్వహించ బడ్డాయి. ఒక్కొక్కరిగా ఇవ్వబడిన ఈ సిట్టింగ్‌లలో సాధనకు సంబంధించిన ప్రశ్నలను చర్చించుటకు సరిపడు సమయము మరియు అవకాశం కలిగినది.

వ్యక్తిగత సిట్టింగ్‌లు వలన, సోదరీ సోదర అభ్యాసీలతో ముఖాముఖీ చర్చల వలన తాము మిక్కిలి ప్రయోజనాన్ని పొందామని పాల్గొన్న వారందరూ తమ అభిప్రాయాలను వ్యక్తపరిచారు. ఎవరికి వారు తమ స్వీయసాధనను మెరుగుపరచుకొనుటకై తీర్మానించుకున్నారు. వాతావరణమును మరింత తేలిక చేయుటకు, సాధన సంబంధమైన కావాలని తెలిసి స్వయంగా చేయు మానవతప్పిదాలపై ఆధారపడిన అర్థవంతమైన ఒక రూపకమును పాల్గొన్నవారు ప్రదర్శించారు. పాల్గొన్నవారు మరియు నిర్వాహకులు ఇరువురి పరిశీలనలు మరియు ముగింపు సూచనలతో ఆదివారం సాయంత్రం ఆరుగంటలకు క్యాంప్ ముగిసినది.

## ఉస్మానియా మెడికల్ కాలేజ్‌లో ఇంటరాక్టివ్ వర్క్‌షాప్

2009 ఆగష్టు, 4వ తేదీన హైదరాబాద్ సెంటర్ నుండి VBSE బృందము వారు వైద్యవిద్యార్థులకు మూడు గంటల ఇంటరాక్టివ్ వర్క్‌షాప్‌ను ఒకదానిని ఉస్మానియా మెడికల్ కాలేజ్ క్యాంపస్‌లో నిర్వహించింది. మెడికల్ కాలేజ్‌లో నూతనంగా చేరిన వైద్య విద్యార్థులతో కలిసి శ్రోతలు 200 మంది ఉన్నారు. మొదట వక్త "జీవితావలోకనం" (Life in perspective) ప్రతీదినం మనం చూసే చిన్న చిన్న ఉదాహరణలతో చర్చించారు. రెండవ వక్త వ్యక్తిగత లక్ష్యాలను ఎంచుకుని దానిని సాధించు విధానాలను అవలంబించాల్సిన అవశ్యకతను వెలిబుచ్చుతూ వైఖరి, సాహసం మరియు మనస్సు యొక్క నియంత్రణల పాత్రలను గూర్చి కూడా చర్చించారు. చిన్న వీడియో ప్రదర్శనతో ఈ కార్యక్రమం ముగిసినది.

ప్రారంభంలో విద్యార్థులనుండి స్పందన కొద్దిగా తక్కువగా ఉన్నప్పటికీ (మెడికల్ కాలేజ్‌లో వారికి కేవలం అది రెండో రోజు కనుక) నెమ్మదిగా పుంజుకుంది. మొత్తంమీద ఈ కార్యక్రమంలో తాము భాగమైనందులకు ఆనందం మరియు కృతజ్ఞతలతో కూడిన స్పందనను వ్యక్తపరచారు. మరిన్ని ఇతర స్పందనలు కూడా ఉన్నాయి.

"ఈ కార్యక్రమం నా జీవితాన్ని మార్చింది"

"... చాలా క్లిష్టమైన సమయంలో వచ్చింది"

"... నేను ఏమిటి, సమాజంలో నా పాత్ర ఏమిటి అన్న విషయాన్ని తెలుసుకునేటట్లు చేసింది"


"... నా జీవితంలో ప్రశాంతతను తీసుకువచ్చింది"

"... నా ఆత్మ అతి ముఖ్యమైనదని నేను తెలుసుకోగలిగాను."

ఇటువంటి కార్యక్రమములు క్రమబద్ధంగా నిర్వహించాలని ఎన్నో అభ్యర్థనలు వచ్చాయి. ఇతర స్కూల్స్, కాలేజీలన్నింటిలో ముఖ్యంగా గ్రామాలలో మరియు చిన్న చిన్న పట్టణాలలో ఇటువంటి కార్యక్రమములు నిర్వహించవలెనని వ్యక్తీకరిస్తూ వచ్చిన ఎన్నో అభ్యర్థనలలో ఇతరుల కొరకై అనుభూతి చెందే బాధ యొక్క వారి భావన హృదయాన్ని ఎంతగానో కదిలించింది.

శ్రీ రామ చంద్ర మిషన్®
# ఎఖోస్ ఇండియా
కాంతి కేంద్రాలు
సెప్టెంబర్ 2009 | సభ్యులకు మాత్రమే | సంపుటి 2 సంచిక 5








## ఆర్.కె. పురంలోని ఢిల్లీ ఆశ్రమము

ఢిల్లీ సెంటర్ 1958లో స్థాపించబడినది. చాలాకాలం వరకూ దేశ రాజధానిలో శ్రీరామచంద్ర మిషన్ కార్యక్రమములకు నిర్దిష్టమైన స్థలం లేదు. 1986 నవంబరు 6వ తేదీన ఢిల్లీ పరిపాలనా యంత్రాంగం నుండి సెక్టర్ 4, ఆర్.కె. పురం, దక్షిణ ఢిల్లీలో 900 గజాల స్థలముపై ఆధీనమును SRCM స్వీకరించింది. భారతప్రభుత్వ విద్య మరియు సాంస్కృతిక మంత్రిత్వశాఖ వారి సిఫారసు మేరకు అధికారికంగా SRCM ను యోగశిక్షణ అందచేయు ఒక విద్యాసంస్థగా గుర్తించారు. 1986 నవంబరు 19న, మాస్టర్ స్థలాన్ని పర్యవేక్షించి భార్య సులోచన (మామీ)తో కలసి ఆ ప్రాంగణంలో ఒక మొక్కను నాటారు. 1980 సంవత్సరం చివరివరకూ సత్సంగములు షామియానాలో జరుపబడేవి. మాస్టర్ సఫ్దర్‌జంగ్ ఎన్‌క్లేవ్‌లోని సో॥ ఎమ్.ఎమ్. కపూర్ వారింట్లో బస చేసేవారు. వారు తరచూ ప్రాంగణానికి డీర్‌పార్క్ గుండా వెళ్తుండేవారు. విదేశాలనుండి వచ్చిన అభ్యాసీలకు అక్కడ స్వేచ్ఛను తిరుగాడుతున్న నెమళ్ళను చూపేవారు. అటువంటి ఒక సందర్భంలో అందమైన నెమలి తన పురివిప్పి వెనుతిరిగి ఉండగా, మాస్టర్ అభ్యాసీలకు రంగులతో కూడిన దాని పింఛం ముందుభాగాన్ని చూపదలచి నెమ్మదిగా "ఇటు తిరుగు" అని అనగానే తక్షణమే నెమలి విధేయతతో ఇటువైపు తిరిగింది.

1987 ఫిబ్రవరి 3, బసంత్‌పంచమి నాడు మాస్టర్ ఆశ్రమానికి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా "ప్రేమ అనేది ఆకారంలో కాదు దాని తత్వంలో ఇమిడి ఉంది." షాపునుండి నీవు ఏదైనా కొన్నప్పుడు దాన్నెంత అందంగా రంగుల కాగితముతో చుట్టినప్పటికీ, ఆ ప్యాకెట్‌లో ఏదైతే ఉందో అది ముఖ్యం కానీ, బాహ్యంగా ఉన్నది కాదు అన్నట్లుగా. కనీసం ఈ ఆధునిక సంఘంలో బాహ్యంగా ఉన్నది ఏదైనా సరే అది వ్యర్థమైనది చివరికి చింపి చెత్తబుట్టలో వేసేదే. అంతరంగంలో ఉన్నదానిని మనం పోషించి వృద్ధి చేయాలి. మాస్టర్ కోరుకునేది అదే – మన అంతరంగంలో ఉన్నదానిని."



ఆశ్రమాన్ని సో॥ ఓట్టో స్టైడ్లీ, అను జర్మనీ ఆర్కిటెక్ట్ రూపొందించారు. 1987లో ప్రణాళికలు సిద్ధం అయినప్పటికీ, ఆమోదానికై చాలాకాలం పట్టినందున 1989 అక్టోబర్‌లో నిర్మాణం ప్రారంభమయ్యే వరకూ ఆ స్థలంలో వేసిన షామియానా క్రిందనే సత్సంగములు నిర్వహించబడేవి. ఆశ్రమ స్థలము చిన్నదైనప్పటికీ, భవన నిర్మాణాన్ని నాలుగు స్థాయిలుగా, విచ్చేయు అభ్యాసీల వసతి కొరకై బేస్‌మెంట్‌తో కలిపి నిర్మించారు. 1991 అక్టోబర్ 13వ తేదీన ఈ బేస్‌మెంట్‌లోనే మొదటి సత్సంగమును మాస్టర్ నిర్వహించారు. గ్రౌండ్‌ఫ్లోర్ మరియు గ్యాలరీలు ధ్యాన సమయాలలో కూర్చునేందుకు మరియు ఇతర సమావేశాలకు ఉపయోగిస్తారు. రెండవ అంతస్తులో రెండు గదుల వసతిని మాస్టర్‌గారి కొరకై నిర్మించగా, 1992 డిసెంబర్ 2వ తేదీన మొదటిసారిగా మాస్టర్ అక్కడ బస చేశారు.

మొదటి అంతస్తు పై కప్పు నిర్మాణానికై ఇనుప కడ్డీలు పరచి ఉన్నప్పుడు, మాస్టర్ దాన్ని పర్యవేక్షించడానికి పైకి వెళ్ళారు. ముందుకు చొచ్చుకొని వచ్చిన బైండింగ్ వైరు ఒకటి మాస్టర్ చేతి వేలిని గాయపరిచింది. గాయం నుండి కొద్దిగా రక్తస్రావం అయ్యింది. వారు దానిని తేలికగా తీసుకుని "నేను చిన్న గాయాన్ని భరించవలసి రావడం మంచిదైంది, లేకుంటే ఇక్కడ పనిచేసేవారు ఎవరో ఒకరు తీవ్రమైన గాయంతో బాధపడేవారు" అని అన్నారు.

1992లో నిర్మాణం పూర్తయిన ఆశ్రమాన్ని ప్రారంభించగానే సత్సంగంలో సంఖ్య 40 నుండి 300కు పెరిగింది. నిర్మాణంలో స్థానిక అభ్యాసీలు ఉదారంగా విరాళాలను ఇవ్వడమే కాక, తమ నైపుణ్యతను కూడా అందించారు. మాస్టర్‌గారి ఉత్తర భారత పర్యటనల (విదేశీ పర్యటనలకు కూడా) సమయాలలో విడిదిగా ఈ ఆశ్రమము సేవలనందిస్తోంది. 1998 మాస్టర్‌గారి జన్మదిన సందర్భంగా ఇంద్రప్రస్థ స్టేడియంలో నిర్వహించిన అన్ని వేడుకలకు ఇది కేంద్రస్థానమైంది. మనకు ఇప్పుడు 2001 జూన్ 15వ తేదీ నమోదు కాబడి, సమీప రాష్ట్రం హర్యానాలో గుర్‌గావ్, పాలమ్ ఫామ్స్‌లోని జోనల్ ఆశ్రమము కూడా కలదు.




ఆర్.కె.పురం ఆశ్రమం కొత్తఢిల్లీ ఆశ్రమము నుండి మరియు పాలం విమానాశ్రయం నుండి ఒకే దూరంలో సుమారు 15 కిలోమీటర్ల దూరంలో ఉన్నది. ఇది ఉన్న ప్రదేశాన్ని బట్టి సత్కోల్ ఆశ్రమానికి వెళ్ళేవారికి మరియు వచ్చేవారికి మార్గమధ్యంలో అనుకూలముగా ఉండి ఈ ఆశ్రమం సేవలను అందిస్తోంది.

**To download or subscribe to this newsletter, please visit http://www.sahajmarg.org/newsletter/india**
**For feedback, suggestions and news articles please send email to in.newsletter@srcm.org**

© 2009 Shri Ram Chandra Mission ("SRCM"). All rights reserved.
"Shri Ram Chandra Mission", "Sahaj Marg", "SRCM", "Constant Remembrance" and the Mission's Emblem are registered Trademarks of Shri Ram Chandra Mission.This Newsletter is intended exclusively for the members of SRCM. The views expressed in the various articles are provided by various volunteers and are not necessarily those of SRCM.